



# కరపత్రం

SINCE 2014

మంగళవారం జనవరి 27, 2026 | సంపుటి : 2 | సంచిక : 111 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4





# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్శణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్

న్యూఢిల్లీ,జనవరి26 :
దేశ రాజధాని దిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది.

2లో..



# తెలంగాణ రైజింగ్

## డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ



2లో..

హైదరాబాద్,జనవరి26:
భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్‌కు సిట్ నోటీసులు

హైదరాబాద్,జనవరి26 :



2 లో



# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బిజెపి కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్

02

హైదరాబాద్,జనవరి26 :
రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.




# బాలిక ప్రాణం తీసిన చైనా మాంజా

హైదరాబాద్ :
కూకట్ పల్లిలో దారుణం జరిగింది. ప్రమాదవశాత్తు చైనా మాంజా మెడకు చుట్టుకొని గాయాలు కావడంతో ఓ బాలిక మృతి చెందింది. తండ్రితో బైక్‌పై వెళుతున్న ఓ బాలికకు చైనా మాంజా మెడకు చుట్టుకొని తీవ్రగాయాలయ్యాయి. దీంతో బాలికకు తీవ్ర రక్తస్రావం అయ్యింది. దీంతో ఆ బాలిక తండ్రి హుటాహుటీన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఇటీవల జరిగిన బొటానికల్ గార్డెన్ వద్ద ఇద్దరు యువకులు బైక్‌పై వెళుతుండగా చైనా మాంజా తగిలి యువకులకు తీవ్రగాయాలయ్యాయి. అంతేకాకుండా ఏఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు అనే వ్యక్తికి సైతం మంజా తగిలి గోంతు కోసుకుపోయి తీవ్ర రక్తస్రావమయ్యింది.



# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి
- బిఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,జనవరి26 :
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్.

స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

# ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు

- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పిసిసి చీఫ్



2లో..

హైదరాబాద్,జనవరి26
స్వాతంత్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు.

# భాజపాకి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ రాజీనామా



వరంగల్:
వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ భాజపాకి రాజీనామా చేశారు. త్వరలోనే భారత రాష్ట్ర సమితిలో చేరనున్నట్లు ప్రకటించారు. నిరుడు లోక్‌సభ ఎన్నికల్లో భాజపా నుంచి పోటీ చేసిన రమేశ్ ఓడిపోయారు. గతంలో బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రమేశ్.. ఎన్నికల ముందు భాజపాలో చేరారు. ఇప్పుడు మళ్లీ సొంతగూటికి చేరనున్నారు. అయితే, గులాబీ పార్టీలో ఎప్పుడు చేరుతారనే విషయం వెల్లడించలేదు.

# దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

- సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి
- గణతంత్ర వేడుకల్లో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



2 లో

హైదరాబాద్,జనవరి26 :
దేశ భద్రత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను దేశంలోనే కాదు.. అంతర్జాతీయ స్థాయిలో సురక్షిత నగరంగా నిలబెట్టడానికి పోలీసు శాఖ కృషి చేస్తోందని సీపీ సజ్జనార్ తెలిపారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా పేట్లబురుజులోని కార్ హెడ్‌క్వార్టర్స్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సీపీ.. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 27, 2026

# స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

## ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు

మొదటిపేజీ తరువాయి
బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మొదటిపేజీ తరువాయి
రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర

మొదటిపేజీ తరువాయి
అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు
కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చున్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

# దేశ భద్రతకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

మొదటిపేజీ తరువాయి
అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు అత్యంత పవిత్రమైనదని, స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. దేశ భద్రత కోసం వేలాది మంది పోలీసులు తమ ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇందుకోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని వివరించారు. పోలీసింగ్‌లో మానవీయ దృక్పథం ఉందన్న ఆయన.. విక్టిమ్, సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్‌తో బాధితులకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా బాధితుల ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే వ్యవస్థను దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు చేశామని గర్వంగా పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల కేసుల్లో తక్షణ చర్యలు, 24/7 స్పందన ఉంటుందని తెలిపారు. యాప్ ద్వారా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నామని సజ్జనార్ వివరించారు. కేసులు నమోదు చేయడమే కాదు.. బాధితులకు న్యాయం అందేవరకూ పోలీసులదే బాధ్యత అని స్పష్టం చేశారు. నేరాల నివారణెళి లక్ష్యంగా విధానాన్ని అనుసరిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి చేశామని.. ప్రాణ రక్షణెళి ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు సీపీ. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా, వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసమే పోలీసింగ్‌కు బలమని, శాంతి భద్రతల పరిరక్షణలో టెక్నాలజీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజం సాధ్యమని ఆయన అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువల పట్ల అందరూ నిబద్ధత చూపాలని తెలిపారు. చట్టం అందరికీ సమానమని, న్యాయం అందరి హక్కు అని సజ్జనార్ స్పష్టం చేశారు.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

మొదటిపేజీ తరువాయి
ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో పరిణామం

మొదటిపేజీ తరువాయి
సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మొదటిపేజీ తరువాయి
గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అదదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

# బాలిక ప్రాణం తీసిన చైనా మాంజా

మొదటిపేజీ తరువాయి
కర్ణాటకలో ఓ వ్యక్తి చైనా మాంజా ప్రమాదంలో మృతి చెందారు.
అయితే చైనా మాంజాపై రాష్ట్ర పోలీసులు సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మంజాను అమ్మినా కొన్నా వారిపై కేసులుపెడతామని ఆదేశాలు జారీ చేశారు. నగరంలో పెద్దమట్నత్తంలో మాంజాను పట్టుకొని సీజ్ చేశారు. అయినప్పటికీ కొంతమంది నిషేధిత చైనా మాంజాలతో పతంగులు ఎగురవేసి అమాయకులు ప్రాణాలు బలిగొనడం తీవ్ర కలవరపాటుకు గురిచేస్తోంది.

**ఆ చిన్నారి చావుకు బాధ్యులెవరు..?**

చైనా మాంజాతో గాలి పటాలు ఎగరేయకండని, అవి ప్రమాదమని చెప్పినా ఇంకా ప్రాణాలే పోతున్నాయ్
కూకట్?పల్లిలో ఓ చిన్నారి తండ్రితో పాటు బైక్‌పై వెళుతూ ప్రాణాలు కోల్పోయింది
నాన్నా.. నాన్నా అరిచేటప్పటికీ మెడ చుట్టూ తీవ్ర గాయమైంది
ఆస్పత్రికి తరలించినా ప్రాణం మాత్రం దక్కలేదు
ఆ చిన్నారికి చావుక ఎవరు బాధ్యులు..
మనకి మనం మారదాం.. మనకు మనం తెలుసుకుందాం
ఆ చిన్నారి ప్రాణాన్ని తీసుకొచ్చేదెవరూ..?
ఆ కుటుంబం అరణ్య రోదనకు కారణం ఎవ్వరూ..?
మనం మారాలి.. ఈ సమాజం మారాలి.
సరదా కంటే ప్రాణం ముఖ్యమనే సంగతి తెలుసుకోవాలి

# పాలనలో సాంకేతికితతో పరిభారం తగ్గింపు

## అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

పాలనలో సాంకేతికతతో ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్టీజీఎస్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. సీఎస్ విజయానంద్, ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. 2026ను టెక్నాలజీ డ్రివెన్ డెసిషన్ మేకింగ్ ఏడాదిగా సీఎం ప్రకటించారు. ఉద్యోగులకు సమర్థత లేకపోతే.. శిక్షణ ఇచ్చి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సాంకేతికతతో పాలనలో చాలా సమస్యలు పరిష్కరించవచ్చున్నారు. దీనిని ఉద్యోగులు, అధికారులు విస్తృతంగా వాడుకునేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని సూచించారు. ఏఐ వినియోగంతో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. మన మిత్ర-వాట్సప్ గవర్నెన్స్‌తో 878 సేవలు పొందవచ్చని వివరించారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించేలా కోరారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్స్‌లు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు.

# తలకిందులుగా జెండా ఆవిష్కరణ

మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో జాతీయ జెండా అవమానానికి గురైన ఘటన కలకలం రేపింది. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆర్డీవో మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను తలక్రిందులుగా ఆవిష్కరించడం వివాదానికి దారితీసింది. జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడ ఉన్న స్థానికులు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సూచించారు. దీంతో అప్రమత్తమైన ఆర్డీవో వెంటనే జెండాను సరిచేసి రెండోసారి సక్రమంగా ఎగరవేశారు. అయితే అప్పటికే ఈ ఘటనపై విమర్శలు మొదలయ్యాయి. జాతీయ జెండా ఆవిష్కరణ వంటి కార్యక్రమంలో ఈ తరహా నిర్లక్ష్యం ఎలా జరిగిందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలోనే ఇలాంటి తప్పిదం జరగడం బాధాకరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# లోక్‌భవన్‌లో గవర్నర్ ఎట్ హోం హాజరైన మంత్రులు, ప్రముఖులు

రిపబ్లిక్ డే సందర్భంగా లోక్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. నేతలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీజే ఏకే సింగ్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా నేతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌ను జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. ఎట్ హోం సందర్భంగా రాజ్‌భన్ రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

# పద్మ అవార్డు ఘనత మీదే

**- నన్ను ఆదరించిన తెలుగు ప్రేక్షకులదే - నటకిరీటి రాజేంద్రప్రసాద్ వెల్లడి**

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతల పేర్లు విడుదల చేయగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ కి పద్మ శ్రీ లభించింది. తనకు పద్మశ్రీ అవార్డు రావడంతో రాజేంద్రప్రసాద్ స్పందించారు. నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్ళందరికీ నమస్కారం. ఈ రోజు నా జీవితంలో ఎంతో సంతోషకరమైన రోజు. భారత ప్రభుత్వం నాకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది అని తెలిసినప్పటినుండి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరుని ఈ పురస్కారానికి సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు. కానీ నిజం చెప్పాలంటే అవార్డు నాది కాదు, మీది. 48 ఏళ్ళుగా నన్ను ఒక నటుడి గానే కాకుండా, మీ ఇంట్లో ఒక మనిషిగా, మీలో ఒకటిగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నేను నవ్వించిన, ఏడిపించిన, మా రాజేంద్రప్రసాద్ అని మీరు చూపించిన ఆప్యాయత నాకు దక్కిన నిజమైన అదృష్టం. ఆ ప్రేమే ఈరోజు నన్ను ఇక్కడ వరకు నడిపించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నన్ను సొంత బిడ్డ లాగా ఆదరించారు. మీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేను. నాతోపాటు ఈ ఏడాది పద్మ పురస్కారాలను అందుకుంటున్న దేశంలోని మహానుభావులు అందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ ఆశీస్సులు ఎప్పుడూ నామీద ఇలాగే ఉండాలి. బ్రతికున్నంత వరకు సర్వదా, మీ రాజేంద్రప్రసాద్.‘ అని పేర్కొన్నారు.

# మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌లకు చిరు సత్కారం

**- స్వయంగా ఇంటికి వెళ్లి శాలువ కప్పి సన్మానం**

తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు ప్రముఖులతో పాటు సీనియర్ నటులు మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌లు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక అయ్యారు. అయితే ఈ ఆనందాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు మెగాస్టార్ చిరంజీవి. చిరంజీవి స్వయంగా మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌ల నివాసాలకు వెళ్లి వారిని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపి తెలుగు సినిమాకు లభించిన ఈ జాతీయ గౌరవం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన ఆత్మీయ సంభాషణలు, దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధాన్ని, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించాయి. 2006లో పద్మభూషణ్, 2024లో పద్మవిభూషణ్ అందుకున్న చిరంజీవి, ఇది చిత్ర పరిశ్రమకు నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అభివర్ణించారు. ఇదే సందర్భంలో సోషల్ మీడియా ద్వారా కూడా చిరంజీవి పద్మ అవార్డు పొందినవారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మమ్ముట్టీ, మాధవన్‌తో పాటు క్రీడారంగం నుంచి రోహిత్ శర్మ, వరల్డ్‌కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, అలాగే డాక్టర్ దత్తాత్రేయుడు నోరికి అభినందనలు తెలియజేశారు.

# కర్రెగుట్టల్లో పేలిన మందుపాతరలు

**- పదిమంది భద్రతా సిబ్బందికి తీవ్ర గాయాలు**

తెలంగాణ సరిహద్దులో ఉన్న కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు పేలి 10 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కర్రెగుట్టల్లో మావోయిస్టుల కదలిక, ఐఈడీలు అమర్చినట్లు భద్రతా సంస్థలకు విశ్వసనీయ సమాచారం అందడంతో కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అనేక ఐఈడీలు ఒకదాని తర్వాత ఒకటి పేలాయి. దీంతో జవాన్లు గాయపడ్డారు. వారిని ఆర్మీ హెలికాప్టర్‌లో రాయ్‌పుర్‌కు తరలించారు. వీరిలో 9 మంది డీఆర్‌జీ, మరొకరు కోబ్రా బెటాలియన్‌కు చెందినవారు. గాయపడిన భద్రతా సిబ్బందికి ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కర్రెగుట్టల్లో హైఅలర్ట్ ప్రకటించి కూంబింగ్ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. గతేడాది ఇదే ప్రాంతంలో 21 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ నిర్వహించిన విషయం తెలిసిందే.

# ప్రజలకు గణతంత్రదినోత్సవ శుభకాంక్షలు

భారత 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో దేశ ప్రజలకు సందేశమిచ్చారు. 'మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ జీవితం.. ఆనందం, శాంతి, భద్రత, సామరస్యంతో నిండి ఉంటుందని నేను గట్టిగా నమ్ముతున్నాను' అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఒక సందేశం పోస్ట్ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా వికసిత్ భారత్‌ను నిర్మించాలనే మన సమష్టి సంకల్పంలో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు మోదీ. గణతంత్ర దినోత్సవం మన స్వేచ్ఛ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలకు శక్తిమంతమైన చిహ్నమని ప్రధాని తెలిపారు. ఈ పండుగ దేశాన్ని కలిసి నిర్మించాలనే సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు కొత్త శక్తిని, ప్రేరణను ఇస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశవాసులందరికీ అనేకానేక శుభాకాంక్షలు. భారతదేశ గర్వం, కీర్తికి ప్రతీక అయిన ఈ జాతీయ పండుగ.. మీ అందరి జీవితాల్లో కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాలి. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సంకల్పం మరింత బలపడాలి' అని ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమైనదని మోదీ అన్నారు. ఆమె ప్రసంగం ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, రాజ్యాంగ విలువలను రక్షించడానికి, ఇంకా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి వారి నిబద్ధతను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు.

# అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సియమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్‌లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)ను సందర్శించిన తొలి భారతీయుడిగావ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా రికార్డుకెక్కారు.

## జోగిపేట గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్




**కరపత్రం ప్రతినిధి అందోలు:**
77వ జాతీయ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం అవరణలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జోగిపేట పట్టణంలో మాజీ సీఎం కేసిఆర్ నిర్మింపజేసిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కూడా జాతీయ జెండాను ఎగుర వేసిన ఆయన ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. క్రాంతి కిరణ్ ఈ వేడుకలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి. నారాయణ, డి.బి. నాగభూషణం, మాజీ ఎంపీటీసీ పట్లురి శివ శేఖర్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, జె.బాలయ్య, మాజీ సర్పంచ్ లు లింగాగౌడ్, ఎ.శంకరయ్య, ముద్దాయి పెట విజయ్, పార్టీ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం,సార శ్రీధర్, కుమార్, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, ఖాజా పాష, యెర్ర సాయిలు, రఫిక్, జహంగీర్ ఖాన్, జిన్నా విజయ్ కుమార్ తోపాటు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## రేకుర్తి పశ్చిమ జోన్ డివిజన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 26**
రేకుర్తి 20వ డివిజన్లో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాలారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి సీట్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు గోలి కిష్టయ్య ముదిమడుల లక్ష్మీరాజం గోలి శంకరయ్య బండారి లక్ష్మీరాజం ఓదేలు బిజెపి సీనియర్ నాయకులు గంట నరసింహారెడ్డి గోదారి నరేష్ ప్రతాప్ రెడ్డి రాహుల్ నాంపల్లి శంకర్ విద్యాసాగర్ భూమయ్య ఐలయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరపత్రం ప్రతినిధి మంథని జనవరి 26**
మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంథనిలో కాలేజీ గ్రౌండ్ వద్ద గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ జెండాపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యుడిగా డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్?

**– ప్రశంసాపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వైద్యరంగంలో వేములవాడకు చెందిన ప్రముఖ వైద్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ప్రజలకు అందిస్తున్న విశేష సేవలకు గుర్తించి సోమవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 77వ గణతంత్ర వేడుకల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ ఉత్తమ వైద్యుడిగా చీకోటి సంతోష్ కుమార్ కు తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. గత కొంతకాలంగా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న సంతోష్ కుమార్ కు ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పత్రం రావడం పట్ల పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కరపత్రం ప్రతినిధి మంథని జనవరి 26**
మంథని; ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు లో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటి చైర్మన్ కుదుదుల వెంకన్న ఆధ్వర్యంలో జెండా పై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మార్కెట్ కమిటి డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలు --

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జనవరి 26**
జమ్మికుంటలో అంగరంగ వైభవంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం జమ్మికుంట పట్టణం నేడు ఆధ్యాత్మిక కాంతులతో, భక్తి పరిమళాలతో పరవశించింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని సత్యసాయి సేవా సమితి జమ్మికుంట ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.
పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి బయలుదేరిన పవిత్రమైన సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథం, జమ్మికుంట పట్టణానికి చేరుకోవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద రథానికి పూర్ణకుంభ స్వాగతం నిర్వహించి, అనంతరం చక్కటి కాన్వాయ్ తో, క్రమశిక్షణతో కూడిన బైక్ ర్యాలీను ఏర్పాటు చేశారు.



భజనలు, జయజయధ్వానాలతో రథం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన పురవీధుల మీదుగా సాగుతుండగా, రెండు వైపులా నిలిచిన ప్రజలు స్వామివారిని దర్శించుకొని భక్తి పరవశు లయ్యారు. రథోత్సవం మొత్తం భక్తిశ్రద్ధలతో, శాంతి–ప్రేమ సందేశాలతో అద్భుతంగా సాగింది.
ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ,
“భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్వామి చెప్పిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టినప్పుడే సమాజం నిజంగా అభివృద్ధి చెందుతుందని” తెలిపారు. స్వామివారి బోధనలు నేటి తరానికి దారి చూపే దివ్య సందేశాలుగా



నిలుస్తాయని పేర్కొన్నారు.
ఈ రథోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారవేత్తలు, వైద్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు, యువతతో పాటు జమ్మికుంట పట్టణ ప్రజలు, బాటసారులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆవాస విద్యారణ్య పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన ఘోష్ ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వారి క్రమశిక్షణ, శబ్ద సమన్వయం, దేశభక్తి భావం ప్రజల మన్ననలు పొందింది.
సుమారు 1500 మంది భక్తులు ఈ రోజు స్వామివారిని దర్శించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి పై భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు నిండుగా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సమృద్ధిగా వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు.
ఈ రథోత్సవం జమ్మికుంట పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తూ, స్వామివారి ప్రేమ సందేశాన్ని ప్రజల హృదయాల్లో మరింత బలంగా నాటిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## 16వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పీఠానికి గురి

**– తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు**
**– ఎవరు నమ్మవద్దు : డాక్టర్ సురంజన్**

**కరపత్రం ప్రతినిధి , జమ్మికుంట జనవరి 26**
జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ఖచ్చితంగా పోటీ చేస్తున్నానని డాక్టర్ సురంజన్ స్పష్టం చేశారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న వారికి ఇదే తన హెచ్చరిక అని ఆయన గట్టిగా హెచ్చరించారు.
జమ్మికుంట అభివృద్ధే తన ధ్యేయం, లక్ష్యం అని పేర్కొన్న డాక్టర్ సురంజన్, నన్ను నమ్ముకున్న ప్రజలకు నా వంతు సహాయం ఎప్పటికీ ఉంటుందని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.
కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి



కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి తీసుకొచ్చాయని వెల్లడించారు. వైద్య వృత్తి ద్వారా ఇప్పటివరకు అనేక మంది నిరుపేదలకు సేవలందించిన తాను, ఇకపై అభివృద్ధి దిశగా రాజకీయాల్లో ముందడుగు వేస్తున్నానని తెలిపారు.
హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్?చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో పనిచేయడమే తన ధ్యేయమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవ భావనలే



తనకు మార్గదర్శకమని డాక్టర్ సురంజన్ అన్నారు. 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు పొనగంటి మల్లయ్య,సతీష్ రెడ్డి, దేశిని కోటి, వాసాల రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ పనుల్లో వేగం

**– 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు**
**– ఇప్పటికే పూర్తైన సైడ్ డ్రైనేజీ నిర్మాణం**
**– 10 కోట్లతో మూలవాగులో గుడి చెరువులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక పైప్లైన్**
**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం నుండి బ్రిడ్జి వరకు చేపట్టిన రోడ్ల వెడల్పు పనుల్లో వేగం పెరిగింది. ఎన్నో దశాబ్దాలుగా పట్టణానికి చెందిన ప్రజలతోపాటు భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ప్రధాన సమస్యగా మారిన రోడ్ల వెడల్పు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా అడుగులు పడ్డాయి. రోడ్ల వెడల్పు పనులతో పాటు సైడ్ డ్రగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ.47 కోట్ల నిధులు కేటాయించగా, పనులు వేగంగా పూర్తి దిశగా సాగుతున్నాయి. ఈ పనుల్లో భాగంగా ఆలయానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు ఇరువైపులా సైడ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే దాదాపు పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పూర్తికావడంతో వర్షాకాలంలో నీటి నిల్వలు, మురికి సమస్యలు తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గుడి చెరువులోని మూలవాగులో మురికి నీరు కలవకుండా ఉండేందుకు రూ.10 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పైపు లైన్ పూర్తయితే ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు చెరువు పవిత్రత కూడా కాపాడబడనుంది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్, కూరగాయల కొమురయ్య, అబ్దుల్ రజాక్, మస్తాన్, తోటరాజు తదితరులున్నారు.

## ప్రజా సేవకే నా జీవితం.. వార్డ్ అభివృద్ధే నా లక్ష్యం..

**– 15వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్న అభ్యర్థి**
**– (సత్యనారాయణ) చిట్టిబాబు**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
ప్రజా సేవ కోసం తన జీవితాన్ని దారపోయడానికి సిద్ధంగా ఉన్నానని, తన తల్లి ఆశీర్వాదం, మా నేత రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనరసింహంహ ఆశీస్సులతో తాను అంచలంచెలుగా ఎదుగుతూ వస్తున్నానని, ఇప్పటివరకు 17వ వార్డులో ప్రజా సేవతోపాటు వార్డు అభివృద్ధికి కృషి చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం 15వ వార్డును ఆదర్శవంతంగా తర్చిదిద్దాలనే లక్ష్యంతో తాను ఈ వార్డులో కౌన్సిలర్ పోటీ బరిలో నిలిచానని చిట్టబాబు స్పష్టం చేశారు. సోమవారం ఆయన జన్మదిన సందర్భంగా 17 వ వార్డుతో పాటు ప్రస్తుతం పోటీలో ఉన్న 15వ వార్డు ప్రజలు, ఆయన అభిమానులు ఆయన స్వగృహానికి వచ్చి జన్మదిన కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిలాంటివారు ఉంటే సమాజం బాగుపడుతుందని పలువురు




వాక్యానించారు. ఏది ఏమైనాప్పటికీ తన వార్డు సభ్యులే కాకుండా చుట్టుపక్కల వారు కూడా అభిమానంగా వచ్చి ఆయనకు కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నాపై నమ్మకంతో ఇంతవరకు వచ్చి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. 15వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నానని ఈ వార్డులో తనకు మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ వార్డులో ఉన్న ప్రతి ఓటరు తన విజయం కోసం తమకు తామే శ్రమిస్తున్నారని చెప్పడం కోసమేరుపు. ఇక్కడ గెలవడం ఖాయమని, ఈ విజయాన్ని వార్డు ప్రజలకే అంకితం ఇస్తానని అన్నారు. అలాగే తాను గెలిచిన అనంతరం వార్డుని ఆదర్శవంతగా తీర్చిదిద్దడమే కాకుండా వార్డు ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా తాను అండగా నిలబడి పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. తన తల్లి ఆశీర్వాదం..మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. తనకు పెద్దలు సూచనలు, సలహాలు ఇస్తే తప్పకుండా నేను అనుకున్నవన్నీ నెరవేర్చి తీర్థానని ఆయన గంట పదంగా చెప్పారు. ఎప్పటికీ వార్డు సభ్యులందరికీ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా తీర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

## రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్:**
హుజురాబాద్ పారాబాయిల్డ్, రా రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోర్నపల్లి పరిధిలోని కేసీ కెనాల్ వద్ద యూనియన్ అధ్యక్షుడు ప్రతాప శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొగిలి, నాగరాజు, కుమారస్వామి, శీను, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 26**
టిఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహిశీచి మాట్లాడుతూ, పరాయి పాలనను అంతమొందించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచితంగా పోరాడి రక్తాన్ని చిందించిన మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు లభించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వమని తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోలు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమానికి, పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ పతాకానికి వందన సమర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొని, జాతీయ ఓటర్ల దినోత్సవం



సందర్భంగా రాష్ట్రస్థాయిలో విశిష్ట గౌరవం దక్కించుకున్న జిల్లా కలెక్టర్ ని పూలగుచ్చం, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు,కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి,రాగి శ్రీనివాస్, మడిపల్లి కాళీచరణ్, నరసింహారావు, అరవింద్ రెడ్డి, ఒంటెల రవీందర్ రెడ్డి,




ప్రసాద్ రెడ్డి, గంగార రమేష్, ఏవి రాజేశ్వరరావు, రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్, కామ సతీష్, సుమంత్ రావు, నాగరాజు, వాస్తవికు శ్రీమాన్ రెడ్డి, శారద, సబితా, లత, శైలజ, హరి ప్రియ.నాలుగో తరగతి ఉద్యోగులసంఘంఅధ్యక్ష--కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్, శ్రీనివాసరావు, నగేష్ గౌడ్, లవ కుమార్, నాగుల అనిల్, పవన్, వెంకట్ రెడ్డి, అస్గర్, కమలాకర్, పూర్ణచందర్ రెడ్డి, కరుణాకర్ తదితర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



భీమదేవరపల్లి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రెవెన్యూ కార్యాలయం ఎదుట తాసిల్దార్ రాజేష్, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో పద్మ, విద్యా వనరుల కార్యాలయం ఎదుట ఎంఈఓ సునీత రాణి, మహిళ శిశు సంక్షేమ శాఖ ఎదుట సిడిపిఓ స్వరూప, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ రాజు, ముల్కనూర్ ఉప తపాల కార్యాలయం ఎదుట సబ్ పోస్ట్ మాస్టర్ ఎండి రఫీ జాతీయ జెండాను ఎగురవేశారు.

# కీర్తిశేషులు వంగ మధుసూదన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా: చంపాపేట్ డివిజన్, తేదీ 26 జనవరి/ కరపత్రం ప్రతినిధి**



ఈరోజు ఉదయం 12 గంటలకు బీజేపీ కేంద్రమంత్రి శ్రీ జీ.కిషన్ రెడ్డి కర్మన్ఘాట్‌లో కీర్తిశేషులు, చంపాపేట్ మాజీ కార్పొరేటర్ శ్రీ వంగ మధుసూదన్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత జనవరి 24న శ్రీ వంగ మధుసూదన్ రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి , వారి మరణానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి, నిమిషం పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి కుమారుడితో మాట్లాడి, కుటుంబానికి తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఆర్‌జి ఓసి?పి 3లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
సింగరేణి ఆర్ జి2 ఏరియా ఆర్‌జి ఓసి పి3 అవ్వరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గని ప్రాజెక్టు ఆఫీసర్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఓసి పి3 లోని కార్మికులకు, కార్మిక నాయకులకు, సూపర్వైజర్లకు, అధికారులకు, ఇతర సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారులుగా ఎంపికైన ఉద్యోగులను అభినందించారు. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన వారు కూడా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని అర్థవంతం చేసుకొనేందుకు, భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాదించేందుకు గాను ప్రత్యేక రాజ్యాంగాన్ని



రూపొందించుకొని 1950 జనవరి 26వ తేదీన మన దేశం సర్వసత్తాక సార్వభౌమాధికార ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా అవతరించిందని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ భారతదేశం ప్రతి సంవత్సరం ఈ రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతున్నది. రాజ్యాంగ నిర్మాణములో డా. బిఆర్ అంబేద్కర్ కృషి వల్ల ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వాన్ని నేడు ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, మన దేశం ఏటేటా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మెరుగు పరుచుకుంటూ అగ్ర దేశాల సరసన నిలిచింది అనడంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రం, బహుమతుల ప్రధానం చేశారు. సంక్షేమ అధికారి సాయికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏ?ఐ?టియూసి బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, గని మేనేజర్ భారత్ కుమార్, పిట్ కార్యదర్శి మహేందర్, సిఎం ఓ ఏఐ సెంట్రల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, గని అధికారలు లక్ష్మణ్ రావు, రాజశేఖర్, నాగేశ్వరరావు, వినోద్, శ్రీ శంకరయ్య, అజీజ్, షిఫ్ట్ ఇంచార్జీలు, అన్ని యూనియన్ల నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**మహేశ్వరం :బడంగ్పేట్. తేదీ 26 జనవరి/ కరపత్రం ప్రతినిధి**





మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి పరిధిలోగల బాలాపూర్, బడంగ్?పేట్, నాదర్గుల్ డివిజన్లలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు కాలనీల వాసుల ఆహ్వానం మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పన కోసం ఎంతో మంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, లోతైన పరిశీలనతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు.
బ్రిటీషు పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత, స్వాతంత్ర పోరాట ఆశయాలను నెరవేర్చుతూ దేశ పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించాలనే లక్ష్యంతో రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ మహత్తర రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ, స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగాలు చేసిన సమరయోధులను ఈ సందర్భంగా అందరం గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదువుకో బిడ్డ..

- **ఏదైనా ఆపద ఉంటే హరీష్ రెడ్డి ఆదుకుంటడు**
- **రాబోయే రోజుల్లో రామగుండంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ టవర్ ఏర్పాటుకు సహకరిస్తాం..: కెటిఆర్**
- **ఖనికి చెందిన పేద విద్యార్థికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ల్యాప్ టాప్ అందజేసిన హరీష్ రెడ్డి**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని చౌరస్తాకు చెందిన మేకల రవి సుమన్ తండ్రి మేకల (రేడియం) శ్రీనివాస్ కుమారుడు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో బిఏ హానర్స్ ఇన్ మాస్ మీడియా కమ్యూనికేషన్ లో విద్యనభ్యసిస్తున్నారు. విద్యలో భాగమైన ల్యాప్ టాప్ అవసరం ఉండగా తన చదువులో ల్యాప్ టాప్ లేక ఇబ్బందులు



పడుతున్నారని, విషయం తెలుసుకున్న రామగుండం నియోజకవర్గం బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో రవి సుమన్ కు కేటీ రామన్న చేతులమీదుగా ల్యాప్ టాప్ అందజేశారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో పేదల పక్షపాతిగా, నిరుపేదలు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు వివిధ వర్గాలకు చెందిన ఆపదలో ఉన్నవారికి అండగా వివిధ రకాలుగా హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను అభినందించారు. రాబోయే రోజుల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక మంచి యువతకు ఉపాధి కల్పించేలా ఐటి టవర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు అలాగే రవి సుమన్ మంచిగా చదువుకొని.. ఈ ప్రాంతానికి ఆదర్శంగా నిలువాలని.. ఇలాంటి పేదవారిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలని హరీష్ రెడ్డికి సూచించారు. రవి సుమన్ కుటుంబ సభ్యులు హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ మెంబర్ తస్నీం బాను, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం చట్టబద్ధంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి..

- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 26:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.భారత రాజ్యాంగం ద్వారా దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి మౌలిక విలువలు లభించాయని తెలిపారు. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణ పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. చట్టాలను గౌరవిస్తూ, సామాజిక బాధ్యతతో ప్రతి పౌరుడు మెలగాలని సూచించారు. రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో



ఈరోజు మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రతి భారతీయుడి హృదయంలో గణతంత్ర దినోత్సవం ఒక ప్రత్యేకమైన దినమని అన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగఫలితమే గణతంత్ర దినోత్సవమని,వారి ప్రాణత్యాగాల వల్లనే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు.అలాంటి మహనీయులను ఎప్పటికీ



స్మరించుకోవాలని అన్నారు. పోలీసు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి సీపీ స్వహస్తాలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ నాగేంద్రగౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు, వివిధ ఇన్స్పెక్టర్లు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, వివిధ వింగ్స్ సిబ్బంది, సీపీఓ సిబ్బంది, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మోహమ్మద్ తాజుద్దీన్

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 26**



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయశీ, 61 డివిజన్ కాశ్మీర్ గడ్డ ,32 వ డివిజన్ హుస్సేనీపుర లో జెండా ఎగురవేసిన అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 1950 జనవరి 26 రోజున రాజ్యాంగం అమలు పరిచిన రోజుగా గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందనీ అన్నారు .కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ కలిమొద్దీన్, కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ లయీఖ్ ఖాద్రీఅబ్దుల్ రహ్మాన్ హాజీ భాయ్ ఎండీ చాంద్ , ఎండీ సాజిద్, 32 వ డివిజన్ బాధ్యులు సిరాజ్ భాయ్ ,సలీం ,అబ్దుల్ బారీ బషీర్ నవీద్ ఫిరోజ్ ఆరిఫ్ ఖాన్ షకీర్ అతీఫ్ అహ్మద్ భాయ్ అబ్దుల్ గఫ్ఫర్ మాజిద్ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

# 62 వ డివిజన్లో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 26**
77వ రిపబ్లిక్ దినోత్సవంను పురస్కరించుకొని 62 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు , కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పూరేళ్ళ సరోజ జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగిశీది .అనంతరం మాట్లాడుతూ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణ ప్రజలకు , స్థానిక 62వ డివిజన్ ప్రజలకు , ప్రజా ప్రతినిధుల అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలుపుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి ఆచరించాలని , గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత



భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం,



న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆమె అభిప్రాయపడ్డారు.

# విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో

## - గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 26**



జ్యోతినగర్ 63వ డివిజన్ లో విశ్రాంత ఉద్యోగుల ఆద్వర్యంలో ఘణంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.ఈ ఉత్సవంలో రాగి సత్యనారాయణ బిజెపి విశ్రాంత ఉద్యోగులు,లాల మురళి కన్వీనర్,రొంటాల కేశవ రెడ్డి భూపతి మురళి,నారాయణ రెడ్డి,శంకరయ్య ప్రధాన ఉపాధ్యాయులు, రత్నాకర్ రెడ్డి,వాసు బిజెపి,మంచుకట్ల ప్రభాకర్,శంకరయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.